తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# నల్లగొండ జిల్లా రాజపత్రము

ఎక్స్‌ట్రార్డినరి

# NALGONDA DISTRICT GAZETTE

EXTRAORDINARY

Published by authority

NOTIFICATION BY GOVERNMENT

No. 137 NALGONDA TUESDAY Dt. 10-10-2017


తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ (భూసేకరణ) శాఖ

G1/628/17

ఫైల్ నెం.డి/1676/2017

తేది.22.09.2017

ఫారం-సి

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హితుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టం నెం.30/2013) సెక్షన్ 11(1) క్రమము మరియు 10ఎ మినహాయింపు ననుసరించి (రూల్ 6/12 చూడుము)

ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం నేరడ గ్రామంలో భూమి విస్తీర్ణం ఎ.0.39 గుం. ప్రజాప్రయోజనార్థం ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం, ఎ.యం.ఆర్. యస్.యల్.బి.సి., నల్లగొండ నీటి పారుదలకు కాలువల నిర్మాణం కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున, భూసేకరణకై ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

కావున, ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం నేరడ గ్రామంలో సుమారుగా విస్తీర్ణం ఎ.0.39 గుం. గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామం:నేరడ మండలం: చిట్యాల జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి విధం | భూమి రకం | భూసేకరణలో పోవు విస్తీర్ణం ఎ.గుం. | భూమి పై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు మరియు తండ్రి పేరు | చెట్లు, నిర్మాణాలు మరియు మిగతా వివరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| D-1, 2R Minor | | | | | | |
| 1 | 459/2 | పట్టా | ఖుష్కి | 0.10 | చింతల పుష్పలత భర్త వెంకటేశం | |
| 2 | 461/2 | పట్టా | ఖుష్కి | 0.29 | దుబ్బాక నీలాంబర్ రెడ్డి తండ్రి పాపి రెడ్డి | |
| మొత్తం | | | | 0.39 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హితుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ (సవరణ) చట్టం, 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టం నెం.30/2013) సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు ననుసరించి సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైననది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, నల్లగొండ మరియు తహశీల్దార్, చిట్యాల గారి కార్యాలయములలో ఉంచనైనది.

Scanned by CamScanner

సంబంధిత వ్యక్తులు ఏదైనా కార్యాలయము పనిదినములలో మరియు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు రెవెన్యూ డివిజినల్ అధికారి, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టటానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణ కొరకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ముందస్తు అనుమతి లేకుండా, ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకాలు, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యాజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల, చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా మరియు నష్ట పరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు ప్రకటన జారీ చేసిన 60 (అరవై) దినముల లోపల కలెక్టర్, నల్లగొండ గారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి ఉన్నది.

సం./- డా. గౌరవ్ ఉప్పల్, ఐ.ఏ.ఎస్.,

జిల్లా కలెక్టర్, నల్లగొండ

Scanned by CamScanner